ప్రకాశం జిల్లా తేదీ:03.02.2025

**కంభం సర్కిల్ ఆఫీస్ మరియు అర్ధవీడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు**

**నేర నియంత్రణలో రాత్రిపూట గస్తీ ముమ్మరం చేయాలని, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని సూచన.**

**స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు చోటు చేసుకోకుండా పటిష్ట నిఘా**

కంభం సర్కిల్ ఆఫీస్ మరియు అర్ధవీడు పోలీస్ స్టేషన్ లను సందర్శించారు. సందర్శనలో భాగంగా ముందుగా సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ రూమ్, లాకప్ రూమ్, రైటర్ రూమ్, ఎస్సై రూమ్ లను పరిశీలించారు. వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వాహనాలను త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్లో నిర్వహించే రికార్డులు అన్నిటిని పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే ఆ కేసుల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేయాలో పలు కీలక సూచనలు చేశారు. అంతేకాక నేరం జరిగాక కంగారు పడడం కంటే, నేరం జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని, అందులో భాగంగా సిబ్బంది పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల గ్రామాల్లో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయాలని, గ్రామస్తులతో మమేకమవుతు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. తద్వారా ఆ ప్రాంతాల్లో అల్లర్లు, గొడవలు, ఇతర నేరాలు జరిగే అవకాశాన్ని కొంతమేర తగ్గించుకోగలమని తెలిపారు.

ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతోగాను ఉపయోగపడతాయన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా పగలు, రాత్రి ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.

ప్రజలకు మరియు మహిళా పోలీస్ లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించి, వారికి హెల్మెట్ యొక్క విశిష్టతను వివరించి హెల్మెట్ లేని వారికి ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేసి వారిలో చైతన్యం కలిగించటం జరిగినది.

ప్రజలకు పోలీస్ వ్యవస్థను మరింత చేరువ చేస్తూ స్నేహ పూర్వక పోలీసింగ్ అందించడం మన బాధ్యత. కనుక దానిని ఎవరూ విస్మరించవద్దని, ప్రజా సమస్యల పరిష్కారంలో మహిళ భద్రత విషయంలో రాజీ పడవద్దని తెలిపారు.

జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కంభం సిఐ మల్లికార్జున రావు, అర్ధవీడు ఎస్సై సుదర్శన్,కంభం ఎస్ఐ నరసింహారావు, బీవీ పేట ఎస్ఐ రవీంద్రబాబు మరియు సిబ్బంది ఉన్నారు.


PRAKASAM POLICE
PRAKASAM
POLICE




PRAKASAM POLICE
అర్ధవీడు పోలీస్ స్టేషన్




SUCCESSION LIST OF CIRCLE INSPECTOR
CUMBUM
CIRCLE
PRAKASAM POLICE